నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | ఫిబ్రవరి 27, 2024 | www.navatelangana.com

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో గ్రామపంచాయతీల్లో పని చేసే పారిశుద్ధ కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు అందకపోవడంతో వారు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని మంగళవారం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులువెంకట రాములు సాంబశివుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనిచేసే పాలసీక కార్మికులు నాలుగైదు నెలలుగా జీతాలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పందించి- ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు నాగన్న, బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

వ్యవసాయ కూలీల సభ్యత్వ నమోదు



నవతెలంగాణ -జడ్చర్ల టౌన్

మండల పరిధిలోని ఆల్వానపల్లి గ్రామం లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు వ్యవకాస జిల్లా అధ్యక్షులు పోలె జగన్ తెలిపారు. ఉపాధి కూలీలకు అందల్సిన కనీస వసతులు అందించాలని కొరారు. అలాగే వారికీ తగిన ఉపాధి కల్పించడం కోసం ఈ సంఘం సభ్యత్వలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి యాదయ్య,నాయకులు ,వ్యకాస కార్మికులు పాల్గొన్నారు.

రెండో రైల్వే బ్రిడ్జితో ప్రజలకు మేలు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , ఎంపీ మన్నె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రెండో రైల్వే బ్రిడ్జి అందుబాటులో కి రావడం ప్రజలకు మేలు జరుగుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని అప్పన్న పల్లి దగ్గర ఫ్లై ఓవర్ పై నిర్మించిన రైల్వే బ్రిడ్జిని ఆయన మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రిడ్జి వల్ల వాహన దారులకు ఎంతో సౌకర్య వంతంగా ఉంటుందని చెప్పారు. ప్రయాణ సమయం కూడా ఆదా అవుతు ందని ఆయన అన్నారు. ఇంతకు ముందు ఒకే మార్గం ఉండడం వల్ల వాహ న చోద కులు కాస్త ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొనే వారని తెలిపారు. ఇక నుంచి ఆ పరిస్థితి ఉండదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపీ శ్రీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ గారు, బెక్కరి మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ రామాంజనేయులు, హనీఫ్ అహ్మద్, సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను అధికారులు పరిష్కరించాలి

- కలెక్టర్ జి.రవినాయక్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమం లో ప్రజల నుండి అర్జీలు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం లో ప్రజలు నుండి స్వీకరించిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కారం చేయాలని ఆదేశించారు.ప్రజావాణి లో అందచేసిన అర్జీ ల పరిష్కారం పై ఆన్ లైన్ లో మున్సిపల్ కమిషనర్,జడ్చర్ల,మహబూబ్ నగర్ అర్బన్ తహశీల్దార్ లతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజావాణి కార్యక్రమం లో డీఆర్ఓ.రవి కుమార్, జెడ్పీసీఈ.ఓ రాఘ వేంద్రరావు,డీఆర్‌డి ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వైఎస్సార్ సీపీప్రదాన కార్యదర్శి మహ్మద్ వాజిద్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహ్మద్ హైదర్ అలీ, మండల అధ్యక్షుడు జహంగీర్ , నాయకులు అన్నారు. కార్యకర్తలు సోమవారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి వైఎస్సార్ టిపి పార్టీ సహకరించిందని, ఈ మధ్యనే వైఎస్ ఆర్‌టిపార్టీని ఆ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారని ఆయన గుర్తు చేశారు. ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా లోని వైఎస్ ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం సంతోషంగా ఉందన్నారు. వీరి చేరికతో పార్టీకి బలం చేకూరుతుందని ఆయన చెప్పారు. అందరినీ కలుపుకొని క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు పనిచేయాలి అని ఆయన నూతనంగా పార్టీ లో చేరిన నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

- మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి
- బీజేపీ, బీఆర్ఎస్‌కు నాయకులపై అధిష్టానానికి కుదరని నమ్మకం
- నియోజక వర్గాలలో పార్టీ నాయకులు సమావేశాలు

ఒక పార్టీకి చెందిన వారు విజయ సంకల్పయాత్ర పేరుతో ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో పాదయాత్ర మొదలు పెట్టారు. మరోపార్టీ కార్యకర్తల సమన్వయం,నియోజకవర్గ విస్తృత కార్యకర్తల సమావేశాలు జరుపుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ నాయకులు అయితే ఆరుగ్యారంటీలను అమలు చేయడం ద్వారా రెండు పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పాలమూరు,నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేయగా మిగితా పార్టీలు అభ్యర్థుల అన్వేషనలో ఉన్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి







మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో 14 స్థానాలకు గాను 12 నియోజకవర్గాలలో కాంగ్రెస్ విజయం సాధించింది. అదే దూకుడుతో రెండు ఎంపీ స్థానాలను సైతం కైవసం చేసుకోవాలనే తలంపుతో విశ్వాసంతో ఉన్నారు. ఇప్పటికే పాలమూరు ఎంపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే సీడబ్ల్యూసీ నాయకులు వంశీచంద్‌రెడ్డి పేరును సిఎం రేవంత్‌రెడ్డి ప్రటించారు.

నాగర్‌కర్నూల్ టికెట్ ఆశించిన మాజీ ఎంపీ మల్లురవి ఎంపీ టికెట్‌కు అడ్డు వస్తున్నదన్న కారణంతో ఢిల్లీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేశారు. దీంతో స్పందించిన రేవంత్‌రెడ్డి టికెట్‌ను మల్లురవికే ఇస్తామని బరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మాత్రం టికెట్ కేటాయింపులో ఊగిసలాట దోరణి ప్రదర్శిస్తున్నారు. ప్రధానంగా ఈరెండు పార్టీల నుంచి పోటీ చేసినా....గెలుస్తామన్న నమ్మకం లేదని ప్రధాన నాయకులు వెనకాడుతున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుతం మన్నె శ్రీనివాస్‌రెడ్డి కొనసాగుతున్నారు. ఈయన అయితే గెలవడం కష్టమని మరో బలమైన నాయకుడిని రంగంలోకి దించాలన్న యోచనలో కాంగ్రెస్ ఉంది. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి లేక మరో నాయకుడిని పోటీ పెట్టాలనే ప్రయత్నంలో పార్టీ శ్రేణులున్నారు. బీజేపీ నుంచి మాజీ ఎంపీ ఎపి జితెందర్‌రెడ్డి, మాజీ మంత్రి డికె అరుణ,బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారు శాంతికుమర్ పోటీ పడుతున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బండారు శాంతికుమార్‌వైపు అదిష్టానం మొగ్గు చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇక నాగర్‌కర్నూల్ పార్లమెంటు బరిలో కాంగ్రెస్ నుంచి దాదాపు ఖరారు అయినట్లుగా భావించాలి. ఇక బీఆర్ఎస్ నుంచి తాజా ఎంపీ పోతుగంటి రాములు లేక గువ్వల బాలరాజును బరిలో దించే అవకాశాలున్నాయి.పోతుగంటి రాములు ఇటీవల జరిగిన కార్యకర్తల సమావేశానికి డుమ్మాకొట్టారు. దీంతో గువ్వల పేరు ప్రధానంగా వినిపిస్తోంది. బీజేపి నుంచి బంగారు లక్ష్మణ్ కూతురు బంగారు శృతికి మరో సారి అవకాశం ఇస్తారనే చర్చ జరుగుతోంది.

నాగర్‌కర్నూల్, పాలమూరు ఎన్నికల బరిలో పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు వంశీచంద్‌రెడ్డి కోస్గీ నుంచి మొదలు పెట్టిన పాదయాత్ర నియోజకవర్గం అంతా తిరుగుతున్నారు.కార్యకర్తలను నాయకులను కలుస్తూ.. తన గెలుపుకోసం విశేషంగా కృషి చేస్తున్నారు. బీజేపీ వారు విజయ సంకల్పయాత్ర పేరుతో ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ నాయకులు నియోకవర్గాల వారిగా కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరితో పాటు బీఎస్పీ సైతం రంగంలో ఉండే అవకాశాలున్నాయి. ఇప్పటికే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ... పార్టీ గెలుపుకోసం కృషి చేయలని కోరుతున్నారు.ఇంకా పార్టీలు తమ అభ్యర్థుల విషయంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి.

ప్రయాణికులకు మెరుగైన సేవలకోసమే

అమృత్ భారత్ పథకం



నవ తెలంగాణ- జడ్చర్ల టౌన్

రైల్వేలో ప్రయాణించే సామాన్య ప్రజలకు మెరుగైన రైల్వే సేవలు అందించడమే లక్ష్యంగా అమృత్ భారత్ ఉద్దేశం అని మహబూబ్ నగర్ ఎం పి మన్నే శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమ వారం జడ్చర్ల రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన అమృత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు అమృత్ భారత్ కార్యక్రమంలో బాగంగా దేశ వ్యాప్తంగా 554 రైల్వేస్టేషన్లో పున్నారాభివృద్ధికి 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిల్లా శంకుస్థాపన కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా శంకుస్థాపన చేపట్టారు.ఈ పథకంతో దేశంలోని సామాన్య ప్రయాణికులకు రైల్వే స్టేషన్లో ఏర్పోర్ట్ స్థాయిలో వసతులు సేవలు అందనున్నాయని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు .జడ్చర్ల రైల్వే స్టేషన్ లో ఏర్పాటుచేసిన అమృత్ భారత్ రైల్వే బ్రిడ్జి రైల్వే స్టేషన్ సుందరీకరణ వర్చువల్ గా మోడీ చేపట్టిన శంకుస్థాపన లో స్థానిక ప్రజాప్రతినిధులతో వారు పాల్గొన్నారు. ప్రధాని వర్చువల్ గా రైల్వే బ్రిడ్జిలకు రైల్వేస్టేషన్లో సుందరీకరణకు ఆధునిక వసతులకు శంకుస్థాపన చేసిన వెంటనే జడ్చర్ల రైల్వే స్టేషన్ లో మహబూబ్నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రైల్వేస్టేషన్లో ఆధునికరణ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ కార్యక్రమానికి రాష్ట్రంలోని 15 రైల్వేస్టేషన్లో జడ్చర్ల రైల్వే స్టేషన్ ఎంపిక కావడం హర్షదాయకమన్నారు రాష్ట్రంలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్లో జడ్చర్ల రైల్వే స్టేషన్ ఒక్కటని దిన దిన అభివృద్ధి చెందుతూన్న రైల్వే కూడలిగా దిద్దుకుందని ఈ రైల్వే స్టేషన్ ను ప్రజల సౌకర్యార్థం మరింత అభివృద్ధి పరిచేందుకు 10.94 కోట్ల నిధులతో దీర్ఘ కాలిక ప్రణాళికలతో అభివృద్ధి చేయనున్నారని అన్నారు అమృత్ భారత పథకంలో భాగంగా జడ్చర్ల లో మినీ ఏర్పోర్ట్ తరహాలో ఆధునికరిస్తారని ప్రధాన ద్వారంతో పాటు ట్రాఫిక్ వసతులు వెయిటింగ్ హాళ్లు అందులో వైఫైలు ప్రయాణికులకు వీలుగా సమాచార సూచికలను ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఎస్కలేటర్లు లిఫ్టులు తాగునీటి లు పరిశుభ్రమైన ఆధునిక మరుగుదొడ్లు తదితర వసతులను అమృత్ భారత్ పథకంలో అభివృద్ధి చేయనున్నారని అన్నారు సామాన్య ప్రజల ఆకాంక్షమేరాకే కేంద్ర ప్రభుత్వం రాజకీయాల కతీతంగా అభివృద్ధి చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య మున్సిపల్ చైర్ పర్సన్ చెర్మెన్ ధోరేపల్లి లక్ష్మీవైస్ చైర్మన్ సారిక, రైల్వే డిఎంఈ జిషన్ అహ్మద్ ఏసీఎం భాగ్య , రైల్వే సిబ్బంది చంద్రకాంత్,కౌన్సలర్స్ ప్రశాంత్ రెడ్డి,రాజు,చైతన్య చౌహన్, సతీష్, మహేష్,జ్యోతి, లత, చైతన్య, శశికిరణ్,రమేష్,నందకిషోర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపుర సుందరి తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అర్‌బిఐ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి మార్చి 1 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. విద్యార్థులకు, యువతీ యువకులకు ఆర్థిక అక్షరాస్యత అంశాలపై అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో ప్రజా వాణి కార్యక్రమంలో ఈ నెల 26 నుండి మార్చి 1 వరకు "చేయండి సరైన ఆరంభం,అవ్వండి ఫైనాన్సియల్లీ స్మార్ట్‌అనే అంశం తో రిజర్వ్ బ్యాంక్ ఇండియా ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పై రూపొందించిన పోస్టర్ లు,వీడియోలు జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని,సైబర్ పరిశుభ్రత పాటించాలని,బ్యాంక్ ఖాతా తెరవడం, విద్యా రుణం బ్యాంక్ నుండి పొందే అంశాలపై పోస్టర్ లు,వీడియో లు రూపొందించినట్లు తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా అన్ని పాఠశాలలు,గురు కులాలు, కళాశాలల్లో ఆర్థిక అక్షరాస్యత అంశాలపై పాఠశాల ప్రార్థన వేళల్లో ప్రత్యేకంగా ఒక ఉపాధ్యాయుని ద్వారా విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కలిగిం చాలన్నారు. డిజిటల్ లావాదేవీ లు పై అవగాహన కలిగి ఉండాలని,సైబర్ నేరాలు జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ సమావేశంలో డిఆర్ఓ.రవి కుమార్,జడ్పీసీఓ ఈ.ఓ రాఘవేంద్ర రావు,డిఆర్‌డిఓ నర్సింహులు, ఎల్‌డియం.భాస్కర్, ఎస్‌బిఐ రీజియనల్ మేనేజర్ అనిల్ కుమార్, ఏ.పి.జి.వి.బి.రీజీయనల్ మేనేజర్ రవి కిషోర్ రెడ్డి, యుబిఐ, ఏ.జి.యం మూర్తి,పిఎన్.బిమేనేజర్ అనిల్ ,ఇండియన్ బ్యాంక్ మేనేజర్ విజయ ప్రభ,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చట్టాలపై అవగాహన సదస్సు

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణా నీటి పారుదల చట్టంపై సోమవారం పెద్దకొత్తపల్లి మండలం పరిధిలోని పెద్ద కారు పాముల గ్రామంలో రైతు వేదిక లో అగ్రి లీగల్ క్లినిక్ ఆధ్వర్యం లో రైతులకు చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగాప్యారా లీగల్ వాలంటీర్ ఎం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఫార్మర్స్ మెనిజిమెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్ చట్టం 1997. తెలంగాణా ఇరిగేషన్ యుట్లైజేసన్ అండ్ కమండ్ ఏరియా డెవలప్మెంట్ చట్టం 2009.వాటర్ రిసోర్స్ కార్పొరేషన్ చట్టం 1997.వాటర్ లాండ్ అండ్ ట్రీస్ చట్టం 2002.(వాల్టా చట్టం లేదా నీరు భూమి చెట్టు చట్టం) నీటికి సంబంధించి వల్టా చట్టం ప్రధానమైనది ఆయన అన్నారు. ఈ చట్ట ప్రకారం 2004సం ముందే వున్నటువంటి బోరులను. బావులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 2004 సం.. తర్వత నుండీ వ్యవసాయ భూమి లో బోరు వేయడానికి లేదా బావిని తీయడానికి. అనుమతులు తప్పని సరన్నారు. అనుమతుల కోసం సంభందిత తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమతి ఇచ్చేముందు భూగర్భ జల శాఖ నుంచి అక్కడ నీటి లభ్యత ఉందని సర్టిఫికేట్ ,విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి వీలు అవుతుందన్నారు. విద్యుత్ శాఖ వారి సర్టిఫికేట్ తప్పని సరని.ఇలా అనుమతులు ఇచ్చిన తర్వాతనే బావి కానీ బోరు కానీ వేయాలి. అనుమతి లేకుండ వేసినట్లైతే దాన్ని శాశ్వితంగా మూసి వేసే అధికారం తహసిల్దార్ కు ఉందని ఆయన రైతులకు సూచించారు.

నేటి నుంచి పోచమ్మ , నాగ దేవతల మహోత్సవాలు

- కమిటీ ప్రతినిధుల వెల్లడి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం రవీంద్రనగర్ లోగల శ్రీపోచమ్మ దేవాలయం (శీతలాదేవి) కు ఘనమైన చరిత్ర ఉందని, కాకతీయుల రాజుల కాలంలో స్థాపించినట్లు అధ్యక్షులు కనికె శ్రవణ్ కుమార్, గౌరవ సలహాదారులు కొత్త సత్యం, ఉపాధ్యక్షులు వేదవ్రత్, కోశాధికారి బుట్ట ఆనందకుమార్, అర్చకులు గంగాపురం రామకృష్ణ శర్మ వెల్లడించారు. దేవాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పోచమ్మ దేవాల యం అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయంలో ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దేవాలయంలో నేటి (మంగళవారం) నుంచి ఈనెల 29 వరకు శిఖర కళశ, నాగదేవతల ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నేడు ఉదయం సవత్స గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, పంచగవ్యప్రాశన, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, ప్రధాన కలశస్థాపన, సాయంత్రం మంగళహారతి పూజలు ఉంటాయని తెలిపారు. పట్టణంలోని పలు అమ్మవారి దేవాలయాలకు పట్టువస్త్రాలు సమర్పిస్తామని తెలిపారు. 28న వేదపారాయణం, జలాధివాస ఉత్థాపన, పోచమ్మదేవికి చండీహెూమం, శిఖర కలశాలు, నాగుల ఊరేగింపు,



29న ఆవాహిత దేవతా హోమాలు, శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ చేతులమీదుగా శిఖర కలశస్థాపన, నాగదేవతా ప్రతిష్ఠా మహోత్సం ఉంటాయని తెలిపారు. ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. అనంతరం మ హోత్సవాల బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాలస్వామి, మహేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిశోధకులకు అతిథి జాతీయ పురస్కారాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, డాక్టర్ వెల్దండ వేంకటేశ్వరరావులకు జాతీయ ఎక్సలెన్సీ పురస్కారాలు లభించాయి. సోమవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి ప్రధాన సమవేశ మందిరంలో అతిథి జాతీయ మాసపత్రిక దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వీరిద్దరూ అతిథి జాతీయ ఎక్సలెన్సీ పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ అవార్డులను అందుకున్నారు..ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా, జె.ఎన్.టి.యు మాజీ వైస్ ఛాన్సలర్ డి.ఎన్.రెడ్డి, ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి, అతిథి జాతీయ మాసపత్రిక సంపాదకులు మద్దాలి వెంకటేశ్వరరావు, తెలంగాణ భిషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.బాలాచారి, ఆహ్వాన కమిటీ సభ్యులు పవన్‌సాయి, కె. రాందాస్, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నవతెలంగాణ 2

వనపర్తి

మంగళవారం | ఫిబ్రవరి 27, 2024 | www.navatelangana.com

గృహప్రవేశ వేడుకల్లో.. మాజీ మంత్రి



పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి నూతన గృహప్రవేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజర య్యారు. నిరంజన్ రెడ్డితో పాటు పురపాలక వైస్ చైర్మన్ కర్రి స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, రామ కృష్ణ గోపి బాబు, విండో అధ్యక్షులు కోదండ రామిరెడ్డి, సర్పంచ్ గోవింద నాయుడు, టీఆర్ఎస్ నాయకులు గౌని బుచ్చారెడ్డి, ఎద్దుల సాయినాథ్, పెద్దింటి వెంకటేష్ వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, రాజశేఖర్, రామన్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్



వనపర్తి రూరల్ : సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగినటువంటి ప్రజావాణి కార్యక్ర మానికి కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ పాల్గొన్నారు ఫిర్యాదు దారులతో ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్క రించాలని , సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజావాణిలో వచ్చేటటువంటి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్క రించాలని ఆదేశించారు. ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకుండాప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు సోమవారం నాడు జరిగినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటరమణ జెడ్పి సీఈవో యాదయ్య జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు



మార్చి 3న పల్స్ పోలియో

ఆత్మకూరు : మార్చి 3 న జరుగు పల్స్ పోలియో కార్యక్రమంపై సోమవారం డాక్టర్ శరత్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో సమావేశం, నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ మాట్లాడుతూ మార్చి 3న పల్సు పోలియో బూత్‌లలో పోలియో చుక్కలు వేయాలని, 4,5, తేదీలలో ఇంటింటికి తిరిగి మిగిలిన వారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాలలోపున్న పిల్లలకు పోలీస్ చుక్కలు వేయాలన్నారు. ఉమ్మడి మండలాలు ఆత్మకూర్, అమరచింత మండలాలలో 5427 పిల్లలు ఉన్నట్లు గుర్తించినట్లు , 43 బూత్‌లలో ఒక మొబైల్ టీం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్, సామ్రాజ్య లక్ష్మీ, సురేందర్ గౌడ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఉర్సు



ఆత్మకూరు : అమరచింత మండల లోని చిన్న కడుమూరు గ్రామంలో సోమవారం ఆత్మకూరు పట్టణానికి చెందిన గాండ్ల అభిరామ్ దర్గా దగ్గర కందూర్ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిది కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. దర్గాలో ఉర్సును కులమతాలవారు జరుపుకుంటారని, ఉర్సు మత సామరస్యానికి ప్రతీకకు నిదర్శనం అనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయిబ్ ఖాన్, మక్తల్ నియోజకవర్గ యువజన సంఘం నాయకులు తులసిరాజు, ఆత్మకూర్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, ఆత్మకూర్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు భగవంతు,కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వీపనగండ్ల : వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలి అన్నారు. ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్థమే అండర్ బ్రిడ్జీ

- జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి



మదనాపురం : ప్రజల సౌకర్యార్థం కోసమే అండర్ బ్రిడ్జీ ఏర్పాటు కానుందని జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని ఎర్రగట్టు మైసమ్మ ఆలయ సమీపంలోని రామన్ పాడ్ రైల్వే గేట్ దగ్గర చేపట్టనున్న అండర్ బ్రిడ్జీ నిర్మాణ పనులకు రైల్వే అధికారులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామాల వారికి మెరుగైన రవాణ మార్గం ఉండేందుకు అండర్ బ్రిడ్జీని చేపట్ట నున్నట్లు సూచించారు. రైతులకు శ్రేయస్కరంగా ఉండేందుకు రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపి అండగా ఉండాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, తహసీల్దార్ అబ్రహాం లింకన్ ఉన్నారు.

నేడ మామిడి రైతులకు అవగాహన సదస్సు

వీపనగండ్ల : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం ఉదయము(8:00) ఎనిమిది గంటలకు కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో మామిడిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహి స్తున్నట్లు మండల ఉద్యమ శాఖ అధికారి కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సుకు పాలెం కేవీకే శాస్త్రవేత్తలు, ఉద్యాన వన శాఖ అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. మామిడి రైతులు సదస్సుకు హాజరై మీ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

కలెక్టర్‌కు వినతి

వనపర్తి రూరల్ : వనపర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని సోమవారం కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ను మెజారిటీ కౌన్సిల్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. 2019 సెక్షన్ 37 ప్రకారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

దుప్పల్లిలో సీసీరోడ్ల పనులు ప్రారంభం

మదనాపురం : మండలంలోని దుప్పల్లి గ్రామంలో సోమవారం సీసీ రోడ్డుపనులు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు చింతకుంట శేఖర్ అధ్వర్యంలో నాయకులు భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులను వెచ్చించి అభివృద్ధి పనులను చేస్తున్నట్లు వెల్లడించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యవంతంగా పనులు చేయించాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెట్ల సాయిలు, మాజీ డైరెక్టర్ నాగరాజు, నాయకులు చీర్ల లక్ష్మయ్య,సత్యనారాయణ గౌడ్,రాజవర్ధన్ రెడ్డి, రవిరెడ్డి, బుచ్చారెడ్డి, వెంకటయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. నాయకులు

ధరూర్ : రాయచూరు జిల్లాలోని జీఎం.ఎ ఫంక్షన్ హాల్ లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ సోదరి కుమార్తె అంజలి, ఆదర్శ్ వివాహ వేడుకల్లో ప్రముఖ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హిందూపురం ఎంపీ.గోరంట్ల మాధవ్, తెలంగాణ క్రాంతిదళ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. సంఘం రెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబుతో పాటు జిల్లా నాయకులు , అయా మండలాల అధ్య క్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు,సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు ..

- అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు శారద

పాత పద్ధతిలో పదోన్నతి కల్పించాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హెల్పర్స్‌కు పాతపద్ధతిలో ప్రమోషన్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే పదవ తరగతి చదివిన వారికి ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం9 వెల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పడం సంతోషం కలిగిస్తుందని, ఈ ప్రమోషన్‌ను పదవ తరగతి నుంచి ఇంటర్‌కు గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిసెంబర్ 2022లో మార్చిందని, ఇది సరైనటువంటి నిర్ణయం కాదన్నారు. హెల్పర్లు గతంలో పదవతరగతి తోనే ప్రమోషన్ ఉండేదని, అదే పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పనిచేస్తున్నారని, ఇందులో 35,000 మంది హెల్పర్స్ 45 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో మినీ అంగన్‌వాడీ టీచర్స్ ను ఎలాంటి విద్యారత కండిషన్ లేకుండానే మెయిన్ టీచర్స్‌గా గుర్తించి 4,000 మందికి న్యాయం చేసిందని , ప్రభుత్వం వీళ్లకు ఉన్నటువంటి అనుభవంతో హెల్పర్స్ను పదవ తరగతి విద్యార్థుల ప్రమాణంగా తీసుకొని ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఈ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని , ఇన్సూరెన్స్ సౌ కర్యం కల్పించి వారి కుటుంబానికి భరోసా ఇవ్వాలని అ న్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని సాధారణ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని వారి యొక్క చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాజు ,జిల్లా ఉపాధ్యక్షులు



బొబ్బిలి నిక్సన్, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద, జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత ,వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, కార్యదర్శి సుమతి, జిల్లా కోశాధికారి పెబ్బేరు ప్రాజెక్టు అధ్యక్షురాలు శా రాధ, జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత , వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, కార్యదర్శి సుమతి, జిల్లా కోశాధికారి పెబ్బేరు ప్రాజెక్టు అధ్యక్షురాలు రాధా, హెల్పర్స్ నాయకులు పద్మ, అంజలి ,రేవతి, నాగలక్ష్మి, విజయ, శిరీష ప్రశాంతి, ఇందిరమ్మ, గీత, భాగ్య ,ఉష ,కాసింబి, మహబూబ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

వీపనగండ్ల : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే ముందస్తుగా అర్హులైన పేదలందరికీ తక్షణమే రేషన్ కార్డు లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని నరసింహ భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నిరంజన్ అధ్యక్షత వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేస్తూ కాలం గడుపుతుందన్నారు. రూ.500ల సిలిండర్ , 200 యూనిట్ల కరెంటు అమలు కావాలంటే ముందుగా ఈ పేద కుటుంబాలకు రేషన్ కార్డు ఉంటేనే అమలు అవుతాయన్నారు. తక్షణమే అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా ప్రతి కూలీకి అది పనులు కల్పించాలని, రోజు కూలి రూ.600లు ప్రతి జాబ్ కార్డుకి 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధిలో పనిచేస్తున్న వాచర్లకు ,కూలీలకు పెండింగ్ కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఆర్థిక



సంవత్సరానికి ప్రతి జాబ్ కార్డుకు రోజుల పని దినాలు, రోజు కూలి 600 రూపాయలు కేంద్ర బడ్జెట్లో మూడు లక్షల కోట్ల రూపాయలు కల్పించకుంటే మార్చి నెలలో కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు మదగం శీను, శంకర్, చిన్న నారాయణ పాల్గొన్నారు.



ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- వ్యకాస జిల్లా నాయకులు చీర్ల ప్రసాద్

మదనాపురం : ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా నాయకులు చీర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల ప్రదేశానికి వెళ్లి కూలీలతో ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా నేరుగా రోజు కూలి రూ.600రూపాయలు ఇవ్వాలని, యంత్రాలతో పనులను నిషేధించి 200 పని దినాలు కల్పించాలన్నారు. పని ప్రదేశంలో నీటి వసతి, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, సామగ్రి లాంటివి ఏర్పరచాలన్నారు. ఎండాకాలం ఉన్నందున ప్రతి కూలికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని కోరారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పని ఫోటోలను అప్లోడ్ చేయాలన్న కేంద్ర ప్రభుత్వం నిబంధన ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ లక్ష్మయ్య వనజ, చిన్నమ్మ పద్మ, జయమ్మ,లక్ష్మి, జానమ్మ, సువార్త తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



ఆత్మకూర్ : ఆత్మకూరు మండల కేంద్రంలోని బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులు సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. డీఈవోగా ఆయేషా, ప్రధానోపాధ్యాయులుగా ఉష, ఎంఈఓ గా నవ్య ఏఎంవోగా లక్ష్మి, కస్తూరి, పల్లవి, రూప, పావని విధులను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలరాజు, సురేఖ, బండారు సునీత, ఇం దిర, వరలక్ష్మి ఉత్తుబాయి, రాజేశ్వరి, శ్వేత, జమున రాణి, పద్మజ పాల్గొన్నారు.

ఘనంగా డోలహరణం

ఆత్మకూరు : అమర చింత మండల కేంద్రంలో సోమవారం ఓ దినపత్రిక విలేకరి ఆంజనేయులు మనువడి డోలరాహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గౌడ్ సంఘం చైర్మన్ కే నాగరాజ్ గౌడ్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు అయుబ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులు తులసీరాజ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు , మాజీ అధ్యక్షులు రహమతుల్లా , నాయకులు విష్ణు ,శ్యామ్ ,పురం రాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లాట్‌ఫామ్ ఎత్తు పెంచాలని వినతి

మదనాపురం : మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫామ్ ను ఎత్తు పెంచి పనులను పునరుద్దరణ చేయాలని ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగూరు రామకృష్ణ రెడ్డి తెలిపారు. సోమవారం రామన్ పాడ్ రైల్వే గేట్ దగ్గర సంబంధిత అధికారులకు, జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డికి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి వినతపత్రం అందజేశారు. స్పందించిన అధి,కారులు సుముఖత వ్యక్త పరుస్తూ త్వరలోనే మంజూరుకు ప్రయత్నం చేస్తామని వెల్లడించి నట్లు రామకృష్ణరెడ్డి వివరించారు. అదేవిదంగా రామన్ పాడ్ గేట్ సమీపంలో చేపట్టే అండర్ బ్రిడ్జి వద్దని,దానికి బదులుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని రామన్ పాడ్,అజ్జకొలు గ్రామాల నాయకులు,రైతులతో కోరామన్నారు.



మోదీ ధమనకాండపై నిరసన

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గాంధీ చౌక్‌లో సోమవారం మోదీ నిర్బంధ ధమనకాండను నిరసిస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో హర్యానా చండీగర్ శంభో సరిహద్దుల్లో రైతులపై నిర్బంధం రైతు హత్య లను నిరసిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాసంత జిల్లా కార్యదర్శి శ్రీ హనుమంతు , ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు కే రాజన్న పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐ పీ కే ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జి వెంకటయ్య, కురువ నరసింహ, చెన్నయ్య ,తిరుపతయ్య, మొగిలయ్య ,పుల్లన్న, కురుమన్న మొట్లంపల్లి రాములు, రాజు ,సామేలు, స్టీఫెన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

జీఓ 317పై.. క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటుపై హర్షం

- పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు పచ్చర్ల తిమ్మారెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జీఓ 317 బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం హర్షణీయమని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు పచ్చర్ల తిమ్మారెడ్డి పేర్కొన్నారు. సోమ వారం గద్వాల జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూటీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా ఉద్యోగ ఉపాధ్యా యులను సర్దుబాటు చేసే క్రమంలో తీసుకు వచ్చిన జీవో 317తో చాలామంది జిల్లా స్థానికతను కోల్పో యి, సుదూర ప్రాంతంలోని వివిధ జిల్లాలలో పనిచే స్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ప్రస్తుత ప్రభు త్వం బాధితుల సమస్యలను అర్థం చేసుకొని సమస్య లను పరిష్కరించుటకు మంత్రు లతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయడాన్ని జిల్లా శాఖ పక్షాన స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞ తలు తెలియజేశారు. స్థానికత ఆధారంగా వారి వారి అభ్యర్థన మేరకు త్వరగా వారి జిల్లాలకు బదిలీలు చేయాలని కోరారు. మల్టీ జోన్ -2 లో కోర్టు కేసులతో తదితర సమస్యలతో ఆగి పోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అడ్డంకులను పరిష్కరించి, వెంటనే పదోన్నతులు బదిలీలు చేప ట్టాలని కోరారు. జులై 2022, జనవరి 2023, జూలై 2023,జనవరి 2024 లలో మంజూరు కావలసిన కరువు భత్యం (డీఏ) ఇంతవరకు మంజూరు ఉత్త ర్వులు



లేక పెండింగ్లో ఉన్నాయి. పెరుగుతున్న ధర లకు, ఇంటి ఖర్చులకు అనుగుణంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం అన్ని డీఏలను మంజూరు చేసిందని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏ ల మొత్తం దాదాపుగా 14.56ను మంజూరు చేస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016లో రద్దయిన మెడికల్ రీయింబర్స్ మెంట్ సౌకర్యం కర్నూల్ పట్టణంలో పునరుద్దరించాలని కోరారు. జీపీఎఫ్ టీఎస్ జీఎల్ఐ పీఆర్సీ బకాయిలు, సంపాదిత సెలవులు , డీ ఏ బకా యిలు తదితర పెండింగ్ బిల్లులకు బడ్జెట్ కేటా యించి, వారి వారి వ్యక్తిగత ఖాతాలలో జమ చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీఎస్ వేణు గోపాల్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ నరసిం హారెడ్డి, పీఆర్టీయూ మాసపత్రిక సంపాదకులు కే పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామరాజ్యం పేరుతో మతపరమైన దాడులు

- డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

జోగులాంబ గద్వాల : రామరాజ్యం పేరుతో మతోన్మాదులు క్రైస్తవులపై దాడులకు పాల్పడడం రాజ్యాంగ విరుద్ధమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. జన్వాడలో క్రైస్తవులపై జరిగిన దాడిని ఖండిస్తూ వాయిస్ ఆఫ్ ఆల్ క్రిస్టియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం గద్వాలలో ఏర్పాటు చేసిన నిరసనసభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రాజ్యాంగం లేకుంటే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేవారా అని ప్రశ్నించారు.జన్వాడలో ఒక వర్గంపై ఆర్ఎస్ఎస్ మూకలు మతంపేరుతో క్రైస్తవులు, దళితులపై వ్యూహాత్మకంగానే దాడులకు పాల్పడ్డారన్నారు. జన్వా డలో క్రైస్తవులపై జరిగిన దాడి చుండూరు, కారం చేడు లాంటిదేనని అన్నారు. రాజ్యాంగంలో అధికరణ 25 ద్వారా కల్పించిన మతపరమైన హక్కులను కాపాడి, మైనారిటీలకు రక్షణ కల్పించాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెం దారని ఆరోపించారు. గుడి,చర్చి, మసీద్ మత ప్రచా ంకులపై జరిగే దాడులను ఎస్పీ, బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.



రాష్ట్రంలోని అన్ని ప్రార్థన మందిరలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్, నాగర్కర్నూల్ పార్ల మెంట్ ఇన్చార్జి ఏంసి కేశవరావు, జోగులాంబ గ ద్వాల జిల్లా అధ్యక్షులు అతికూర్ రెహమాన్ , ఉపాధ్య క్షులు మాణికుమార్, నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు ముని, సునంద, అలంపూర్ బీఎస్పీ నాయకులు మహేష్, ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ సుదర్శన్ అబ్రహం, బిషప్ ఎం. వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఫిబ్రవరి 27, 2024 | www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరణ



నవతెలంగాణ- కందనూలు

కలెక్టరేట్ భవనంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడంతో వాటిని సంభందిత శాఖ అధికారులకు అందజేశారు. అధికారులు స్వీకరించిన 28 ఫిర్యాదులలో 17 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, వెటర్నరీ, మున్సిపల్ శాఖలకు రెండేసి చొప్పున ఫిర్యాదులు రాగా, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి, లేబర్,పోలీస్, డి టి డి ఓ,భూముల సర్వే, గనుల శాఖలకు ఒకొకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఎస్పీ కార్యాలయంలో 11 ఫిర్యాదు దారులు వచ్చాయని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ అన్నారు. స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదుదారుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో దేవ సహాయం, స్పెషల్ అదనపు కలెక్టర్ కే ఎల్ ఐ అరుణ రెడ్డి,డిపిఓ కృష్ణ, సి పి ఓ భూపాల్ రెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

నేడు డైల్ యువర్ డిఎం

నవ తెలంగాణ కందనూలు

డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని. మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ టి దేవరాజు తెలియపరిచినారు..నాగర్ కర్నూల్ జిల్లా గ్రామాల ప్రయాణికులు మరియు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీయొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు ఫోన్ నెంబర్ 9959 226288 ఈ యొక్క ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో 4 మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మీ - షాది ముబారక్ పథకంలో భాగంగా 63 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి చెక్కులను అందజేసిన. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, మరియు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో మోడీకి వ్యతిరేకంగా సీపీఐ నిరసన

కందనూలు : ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రైతులపై కాల్పులు నిరసిస్తూ సిపిఐ, ఆధ్వర్యంలో నేడు అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన,దేశవ్యాప్త పిలుపులో భాగంగా నేడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర సిపిఐ, ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ మాట్లాడుతూ రైతాంగం పండించిన టువంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతాంగానికి వ్యతి రేకంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ వెళ్తున్న హర్యానా,పంజాబ్,ఇతర రాష్ట్రాల రైతులపై ఢిల్లీ పరిసర ప్రాం తాల్లో మోడీ ప్రభుత్వం పోలీసులతో రైతులపై లాటిఛార్జ్ చేయడం, కాల్పులు జరపడం, బాష్ప వాయువులు ఉపయోగించడం వల్ల ఇప్పటికే ఇద్దరు రైతులు చనిపోయారని తెలిపారు. వందలాదిమంది క్షతగాత్రులు కాబడ్డారని ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న మోడీ రైతులకు గత పోరాటంలో ఇచ్చిన హామీ ప్రకారమైన వెంటనే మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలనిన్నారు. రైతంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ, కె కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, టి విజయుడు, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి కృష్ణాజి, డి బాలమురళీకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, మహిళ సమైక్య జిల్లా అధ్యక్షురాలు కే వెంకటమ్మ, పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల ఏర్పాటుకు మౌఖిక పరీక్ష

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా లో నూతనంగా ఏర్పాటు చేయబోయే నాలుగు మీసేవ కేంద్రాలకు కలెక్టర్ భవనంలోని అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో కమిటీ ఆధ్వర్యంలో మౌఖిక పరీక్షను నిర్వహించారు. జిల్లాలోని వంగూరు మండలంలో గల కొండారెడ్డిపల్లి, తాడూరు మండలం తాడూర్, కోడేరు మండలంలోని మైలారం ,తీగలపల్లి, గ్రామాలకు మీసేవ కేంద్రాల నిర్వహణ కొరకు దరఖాస్తు చేసుకున్న 33 మంది అభ్యర్థుల కు గాను 28 మంది అభ్యర్థులు 20.02.2024 న పరీక్ష రాయగా వారిలో 12 మంది అభ్యర్థులు మౌఖిక పరీక్షలకు అర్హత సాధించగా వారికి కమిటీ ఆధ్వర్యంలో మౌఖిక పరీక్షలను పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తుది ఫలితాలను త్వరలో వెల్లడిస్తామని తెలియజేశారు. మౌఖిక పరీక్ష ప్రక్రియలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సూపరిడెంట్ కార్తీక్ ,సి పి ఓ భూపాల్ రెడ్డి ,ఈ డి ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.


వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

ఎల్లూరు బీట్ అమరగిరి సెక్షన్ కొల్లాపుర్ రేంజ్ పరిధిలో , అడవి చెట్లను నరికి అడవిని చదును చెయడనికి కొడవత్ శంతమ్మ తండ్రి కొడవత్ దర్మ ,నర్లపూర్ ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకుని అధికారులు ఆ అడవి ప్రాంతానికి వెళ్లి తనని అదుపులోకి తీసుకొని అడవి చట్టం కింద కేసు నమొదు చెశారు. .తనను విచారణ చెయగా కొత్తగా అడవి హక్కు పత్రాలు ఇస్తారు అనుకొని, అడవి చెట్లను నరికానని చెప్పారని తెలిపారు. సదరు వ్యక్తిని రెవెన్యూ అధికారుల యెదుట బైండోవర్ చేశారు. .2005 కంటె ముందు పొజిషన్ లొ వున్నవారికి మాత్రమె అడవి హక్కు పత్రాలు వస్తాయని రేంజర్ శరత్ చంద్రారెడ్డి తెలిపారు.

మోపా జిల్లా కార్యదర్శిగా రమేష్ ముదిరాజ్

నవతెలంగాణ - తిమ్మాజిపేట



ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మోపా. రినెం 507/2020) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శిగా తిమ్మాజీపేట మండలం పుల్లగిరి గ్రామానికి చెందిన శ్రీ చిన్నమోని రమేష్ ముదిరాజ్ ను నియమించినట్లు మొపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులస్తులు సరైన రిజర్వేషన్లకు నోచుకోవడం లేదని వెంటనే ప్రస్తుతం ఉన్న బీసీ-డీ గ్రూపు నుండి బీసీ-ఏ గ్రూపులోకి మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మోపా జిల్లా అధ్యక్షుడిగా కొంకలి లోకేశ్వర్ ముదిరాజ్

నవతెలంగాణ బిజినేపల్లి



ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మోపా. రినెం 507/2020) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన శ్రీ కొంకలి లోకేశ్వర్ ముదిరాజ్ గారిని నియమించినట్లు మొపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లోకేశ్వర్ మాట్లా డుతూ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులస్తులు సరైన రిజర్వేషన్లకు నోచుకోవడం లేదని వెంటనే ప్రస్తుతం ఉన్న బీసీ-డీ గ్రూపు నుండి బీసీ-ఏ గ్రూపులోకి మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని మోపా ఉద్యమిస్తుందని అన్నారు.తమకు జిల్లా అధ్యక్షుడు బాధ్యతలు అప్పగించిన మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ గారికి, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మండల యూటీఎఫ్-కుటుంబ సంక్షే మ నిధి కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి



మండల కేంద్రంలో సోమవారం టీఎస్ యూటీఎఫ్ సమావేశం నిర్వహించినట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మహేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్య దర్శి నాగపూరి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొ నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్-కుటుంబ సంక్షేమ కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆయన తెలిపారు. మండల కుటుంబ సంక్షేమ నిధి కమిటీ కన్వీనర్ గా డి .మల్లయ్య కో కన్వీనర్‌గా ఆరు మల్లేశును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ కార్యదర్శులు మహేష్ బాబు నాగపురి విష్ణు మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఈమధ్య కుటుంబ సంక్షేమ నిధి కమిటీని ప్రారంభించిందని ఈ రెండు సమన్వయంతో పనిచేస్తూ అందరి మనల్ని పొందుతున్నాయని వారు అన్నారు. ఈ నిధి టీఎస్ యుటిఎఫ్, కుటుంబ సంక్షేమ నిధి కమిటీ సభ్యులకు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆయాలకు ఎస్ఎస్‌సి పైనే ప్రమోషన్ ఇవ్వాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఐసిడిఎస్ లో 9 అంగన్వాడి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తే వెంటనే భర్తీ చేస్తామని ప్రకటించిందన్నారు. కానీ అంగన్వాడి హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం విద్యార్హత ఎస్ఎస్సి ఉన్నదానిని ఇంటర్ కు మార్చారు దీనివల్ల అనేక సంవత్సరాల తర్వాత వస్తున్న కాళీ పోస్టుల భర్తీ ద్వారా వచ్చే ప్రమోషన్స్ సౌకర్యానికి ఎక్కువ మంది అంగన్వాడి హెల్పర్లు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కొరారు. పాత పద్ధతిలోని ప్రమోషన్ సౌకర్యాలు కల్పించాలని ప్రమోషన్ 40 సంవత్సరాలకు పెంచాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పొదిలరామయ్య ,జిల్లా కన్వీనర్ జి అశోక్ ,నాయకులు సరితా, కృష్ణవేణి, లక్ష్మీ ,స్వప్న వెంకటమ్మ ,భారతమ్మ ,అలివేల పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి రంగంలో ఆయాలుగా పని చేస్తున్న కార్మికులకు ఎస్.ఎస్.సి పైనే టీచరుగా, మినీ టీచర్ గాప్రమోషన్ ఇవ్వాలని కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కి వినతిపత్రం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ అంగన్వాడి రంగంలో ఆయాలుగా గత 40, సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఆయాలకు 10వ తరగతి పైనే ప్రమోషన్ ఇవ్వకుండా ఇంటర్మీడియట్ పైనే ఉద్యోగాలు భర్తీ చేస్తాము అని చెప్పడం అంటే ఆయాలను విస్మరించడమే తప్ప మరొకటిది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఇంటర్మీడియట్ పూర్తిచేసి అర్హత సాధించిన వారికి ఉద్యోగాలు భర్తీ చేస్తామని జీవోలు తీసుకోరావడం వలన ఎస్ఎస్సి చదువుకొని అర్హత కలిగిన ఆయాలకు తెలంగాణ రాష్ట్రంలో 30 వేల మంది ఉద్యోగులకు ప్రమోషన్ ఇవ్వకుండా అన్యాయం చేయడమే తప్ప మరొకటిది కాదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి ఆ జీవోను రద్దు చేసి వీరికి ప్రమోషన్ ఇచ్చిన అనంతరం ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీలుగా పనిచేస్తున్న టీచర్లు ఆయాలకు ఎస్ఎస్సి అర్హత పెట్టి ఇప్పుడు ఇంటర్ ఉండాలంటే ఎట్లాని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోతే రాబోయే కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయాలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. అనంతరం మీద డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలోని డిఎవో జమీల్‌కి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు బేబీ, ఈశ్వరమ్మ, వసంత, వెంకటమ్మ, పోచమ్మ, గంగమ్మ, లక్ష్మి రజిత.తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గోరిటి వెంకన్నకు ఘన సన్మానం



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీదేవి భూదేవి సమేతంగా వెలిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మరియు జాతర సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్సీ గోరిటి వెంకన్నను ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ శాలువాకప్పి సన్మానించారు .ఆదివారం ఎనిమిదో రోజు అశ్వవాహన సేవ లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా రాత్రి కందనూలు కళా సమితి వారితో చింతామణి నాటకాన్ని ప్రదర్శించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఎమ్మెల్సీ గోరిటి వెంకన్నను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, వి.సత్యం, వెంకటేశ్వరరావు, బాలస్వామి, ఎంపీటీసీ రవి కుమార్, పగడాల చిన్నయ్య్ శ్రీనివాసులు, సుధాకర్ సార్, గడ్డం సంతోష్, శ్రీని వాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీలకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి



పెంట్లవెల్లి : గ్రామపంచాయతీ వర్కర్లకు రెండు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడినటువంటి వినతి పత్రాన్ని ఎంపీడీవో ప్రసన్న కుమారికి ఇచ్చారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలం గోపులాపూర్ గ్రామంలో ఏడు నెలల నుండి కార్మికులకు వేతనాలు రాక అప్పులు చేసి, చేసిన అప్పులు కట్టుకోలేక అష్ట కష్టాలతో అల్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కొన్ని గ్రామాలలో రెండు నెలల నుండి వేతనాలు లేక చివరికి ఇబ్బందులకు గురవుతూ జీవితాలను వెలదీస్తున్నారని ఈశ్వర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తక్షణమే వారి వేతనాలను చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్, యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, కృష్ణయ్య శ్రీనివాసులు లక్ష్మి సాలమ్మ ఈశ్వరమ్మ రజిత మహేష్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే పరమావధిగా భావిస్తా..



ఊరుకొండ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల పేదల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని ప్రజా నాయకుడు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఊర్కొండ మండ లంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల జంగయ్య(60) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రజా నాయకుడు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తక్షణ సాయం కింద 5వేల ఆర్థిక సాయాన్ని మృతుని కుమారులైన నాగయ్య మరియు ఇద్దయ్య లకు అందజేశారు. కార్యక్రమంలో చంద్రయ్య, దావిద్, జంగయ్య, పాండయ్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఆలయంలో భగవద్గీత గ్రంధాల పంపిణీ

నవతెలంగాణ - పెంట్లవెల్లి

వెంకట్ రమణ గౌడ్ ప్రభు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భగవద్గీత గ్రంధాల పంపిణీ చేశారు. ఇస్కాన్ సంస్థపక ఆచార్యులు ఏసీ భక్త వేదాంత స్వామి ప్రభు పాదాల వారు సంకల్పనుసారం వెంకటరమణ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భగవద్గీత గ్రంధాలను అతిథిగా వచ్చేసినటువంటి సికింద్రాబాద్ జిల్లా జడ్జి జంగా జీవన్ కుమార్ చే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రామన్ గౌడ్ మరియు పోలీస్ సిబ్బంది మాజీ సర్పంచ్ సురేందర్ శైలేంద్ర ప్రసాద్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : బీఎస్పీ



కందనూలు : బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ)ఆధ్వర్యంలో స్థానిక డా.అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగాన్ని రక్షించు కుందాము అనే నినాదంతో గోడ పత్రికలు విడుదల చేశారు. భారత రాజ్యాంగమే మేనిఫెస్టోగా కలిగిన ఏకైక పార్టీ బిఎస్పీ అనీ అన్నారు. దేశంలో కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత వివక్షలు - అసమానతలు ఎన్ని ఉన్న దేశాన్ని భారత రాజ్యాంగమే కాపాడుతుందని కొనియాడారు. భారత రాజ్యాంగంలో దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం వంటి ఎన్నో గొప్ప అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఎన్నో విశిష్టతలు కలిగి ఉన్న భారత రాజ్యాంగాన్ని కొన్ని సంస్థలు, పార్టీలు భారత రాజ్యాంగంపై విష ప్రచారం చేయడాన్ని బీఎస్పీ పార్టీ ఖండిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జ్ లు బీసమోళ్ళ యోసేఫ్, అంతటి నాగన్న లు, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, కార్యదర్శి రాంచందర్, మండల అధ్యక్షులు వెంకటేష్, లక్ష్మణ్, నాయకులు మోగులాల్, బాలరాజు, నాగరాజు, అంజీ, రాము, అశోక్, జగన్, నాగార్జున్, మల్లేష్, శివ, కురుమూర్తి, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూ టీవో నుంచి భారత్ తక్షణమే వైదొలగాలి

• తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు



నవతెలంగాణ- కందనూలు

ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యూటీవో నుండి భారతదేశం తక్షణమే వైదోలగాలని తెలంగాణ రైతు సంఘం సిఐటియు నాగర్ కర్నూల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశంలోని రైతాంగం కార్మికులు ప్రజలు తీవ్రమైన సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతుండడానికి ప్రధాన కారణం 1991 సంవత్సరంలో భారతదేశం డబ్ల్యూ టీవో లో చేరడమేనని ఆయన విమర్శించారు ప్రపంచ వాణిజ్య సంస్థ భారత దేశంలోని రైతాంగానికి సబ్సిడీ లు ఇవ్వొద్దని ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయకుండా సబ్సిడీలు తగ్గించాలని షరతులతో అప్పులు ఇవ్వడం వల్లనే నేడు భారతదేశ వ్యవసాయ రంగం రైతులు సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వంపై ధ్రియబట్టారు భారత దేశ వ్యవసాయ రంగం పాడిరంగం ఇతర ఉత్పత్తులు చేసే రైతుల ప్రయో జనాలు కాపాడాలంటే తక్షణమే భారతదేశం ప్రపంచ వాణిజ్య సంస్థ నుండి వైదొలగాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన దేశ రైతాంగం కార్మికులు సంక్షోభంలో ఉన్నారని భారతదేశాన్ని రక్షించుకోవాలంటే బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలిపించారు రైతు చట్టాలు రద్దు చేసిన సందర్భంగా బిజెపి ప్రభుత్వం రైతు సంఘాలకు రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఢిల్లీ చుట్టుపక్కల శాంతి యుతంగా ఆందోళన కొనసాగిస్తుంటే హర్యానాలోని పోలీసులతో కాల్పులు జరిపించి శుభమన్సింగ్ అనే రైతు ను చంపారని ఆందోళన వలన నలుగురు రైతులు గుండెపోటుతో మరణించారని ఆయన గుర్తు చేశారు నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన దేశం అధోగతి పాలవుతుందని ఆయన విమర్శించారు రైతాంగానికి కనీస మద్దతు ధరలు నిర్ణయించి అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పార్లమెంటులో చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలోని కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు సైతం బీజేపీ విధానాల వలన తీవ్రంగా నష్టపోతున్నారని కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులు కాపాడుకునేందుకై బీజేపీని ఎన్నికల్లో ఓడించాలని ఆయన సూచి ంచారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు వి పర్వతాలు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి బాల్ రెడ్డి సహాయ కార్యదర్శి ఎం రమేష్ నాగరాజు గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్ బాలరాజు శ్రీరాం నాయక్ కృష్ణారెడ్డి కార్మికులు రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం పేదలకు చూపిస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - అచ్చంపేట

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ,తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని పేదలకు అందుబాటులో తీసుకొస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి కేటీఆర్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి అభ్యర్థి రేవంత్ రెడ్డి ప్రకటిస్తే ..30 సీట్లు కూడా రావని కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి సాక్షాత్తు డిసెంబర్ 9న ప్రమాణస్వీకారం చేస్తున్నా మని ప్రకటించారు. ఈ విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారని గుర్తు చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో 70 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తు న్నామని గొప్పలు చెప్పుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కు నేను సవాల విసురుతున్న ఐదు వేల ఎకరాలకు మించి సాగు అందితే... రాజకీయాలనుంచి తప్పకుండా అని సవాలు విసిరారు. కారు సర్వీసింగ్ పోయిందని అంటున్నారు. కానీ పోయింది సర్వీసింగ్ కాదు పాత ఇనుప సామానుకు పోయిందన్నారు. మీ అయ్యా అసెంబ్లీకి ఎందుకు వస్తున్నాడో మొదట తెలంగాణ ప్రజలకు చెప్పవలసిన బాధ్యత నీపైన ఉందని అన్నారు. ఈ సమావేశంలోకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్, రాజేందర్ న్యాయవాది, డాక్టర్ మోపతయ్య, నాయకులు మహబూబ్ అలీ తదితరులు ఉన్నారు.

అన్నచేతిలో తమ్ముడి హతం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



తాతల నాటి పలంగి పీటే (మంచం)కోసం గొడవపడి తమ్ముడిని హత్య చేసిన సంఘటన తిమ్మాజిపేట మండలంలోని పుల్లగిరి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసుల కథనం మేరకు పుల్లగిరి గ్రామానికి చెందిన సత్తయ్య, అంజయ్య(30) అన్నదమ్ములు. వేర్వేరుగా కాపురముంటున్నారు. వీరు రాత్రి పలంగి పీతే (మంచం) నాకంటే నాకే కావాలంటూ దూషించుకుంటూ గొడవపడ్డారు. పక్కనే ఉన్న రాడు తో సత్తయ్య తనతమ్ముడి అంజయ్య తలపై బాదడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. ఇరుగుపొరుగువారు వెళ్లి పరిశీలించేసరికి మృతి చెంది ఉన్నాడు. అదే రాత్రి సత్తయ్య నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ కనకయ్యగౌడ్, ఎస్సై భాస్కర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జడ్చర్ల ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సుంకరి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. మృతుడికి భార్య ఓ కుమారుడు ఉన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ- కోడేరు



మండల పరిధిలోని తీగల పల్లి గ్రామంలో ఈశ్వరయ్య గ్లోబల్ స్కూల్ నందు విద్యార్థులే ఉపాధ్యాయు లై విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా దిలీప్, డి ఈ ఓ గా గణేష్, ఎంఇఓ గా మణికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా హలీమా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు అడ్వకేట్ కే.శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ లక్ష్మి, ఉపాధ్యాయులు మహేష్, వీరయ్య, భారతి ,తిరుపతమ్మ,శిరీష తదితరులు పాల్గొన్నారు.


యాదవ జర్నలిస్ట్ లు కలసి కట్టుగా ఉండాలి..

నవతెలంగాణ- కందనూలు

యాదవ జర్నలిస్ట్ లు కలసి కట్టుగా ఉండాలి..అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు లాలు యాదవ్.మరియూ తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసొసివేషన్ జర్నలిస్ట్ మేకల కృష్ణ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో సింగిల్ విండో కార్యలయం మినీ కన్ఫ్రెన్స్ హల్ లో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రథమ మహా సభ కు నాగ శేషయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసొసివేషన్ జర్నలిస్ట్ లు కలిసికట్టుగా ఉంటి కృషి చేయాలని కోరారు. ఏక్కడైన యాదవులకు ఇబ్బంది ఉన్న సహకరించాలని కోరారు. యువత కుడా జర్నలిజం లో ముందు కు రావాలని కోరారు. అదే విధంగా యాదవ కులస్థులకు ఏళ్ళ వేళలా సహాయ సహకారం అందించి కృషి చేయాలని కోరారు. విద్యా వైద్యం రాజకీయ లలో ముందంజలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లొ రాష్ట్ర జర్నలిస్ట్ లు శెట్టి హరి కృష్ యాదవ్,మేకల కృష్ణ యాదవ్, నాగరాజు యాదవ్, బాలకృష్ణ యాదవ్, కొండన్న యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్.కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మహపడిపూజలో ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ -వంగూరు



వంగూరు మండల కేంద్రంలో ని రామలింగేశ్వర స్వామి ఆలయ ంలో శివస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన మహ పడిపూజ మహెూ త్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దంప తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అభిషేకం గణపతి పూజ మహ పడిపూజ శివ స్వాము లు ఆర్ కె స్టార్ పెట్టి భక్తి గీతాలు ఆలాపించిన తీరును చూసి ఆయన సంతో షించారు. దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు . ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా శివ స్వాముల ఆధ్వర్యంలో సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకటేశు అశోక్ మహేష్ కిరణ్ శేఖర్ రవి రాములు తదితరులు ఉన్నారు

మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ ని ఎమ్మెల్యే సందర్శిన

నవతెలంగాణ -కంద నూలు

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గౌరీదేవిపల్లి మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ ని సందర్శించారు. నీటి శుద్ధి ఎలా జరుగుతుందో మిషన్ భగీరథ అధికారుల ద్వారా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా నాగర్ కర్నూల్ నియోజికవర్గంలో అని గ్రామాలకి శుద్ధి చేసిన నీళ్లు ఎలా వస్తాయో అడిగి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్ మరియు డిఈఈ లు ఏఈఈ లు ఎమ్మెల్యే కి భగీరథ మిషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



జోగులాంబ గద్వాల :ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. సోమ వారం ఐ.డీ.ఓ.సీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఆసరా పింఛన్లు, భూ సమస్యలు తదితర సమస్యలకు సంబంధించి మొ త్తం 35 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు సంబం ధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



క్రిష్ణా : త్వరలోనే కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ సహాయాన్ని లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వబోతున్నామని మక్తల్‌శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మండలానికి సంబంధించిన 121 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి 6 గ్యారంటీలను ప్రకటించి అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్, తహసీల్దార్ దయాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ, పల్లె సురేష్, కృష్ణమూర్తి, సిద్ధప్ప మాస్టర్, వీరేంద్ర పాటిల్, షేక్ సర్ఫరాజ్, కద్రు పెద్ద తమ్మప్ప, సకిరప్ప, నాగప్ప, సంతోషం కుమార్, మహేష్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



అంగన్వాడీ హెల్పర్ల ధర్నా

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ హెల్పర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ. వెంకట్రామా రెడ్డి, బీ.బాల్‌రామ్‌లు మాట్లాడుతూ అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతి ద్వారానే ప్రమోషన్లు కల్పించాలని, వయోపరిమితి పెంచాలని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి అంగన్వాడీ లు హెల్పర్లుగా విధులు నిర్వహిస్తున్నారని, 10వ తరగతి పాసైన వారికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. గతంలో ఏడవ తరగతి పాసైన వారికి ప్రమోషన్లు కల్పించాలని గుర్తుచేశారు. కొత్త జీవో ప్రకారం ఇంటర్మీడియట్ పాసైన వారికే ప్రమోషన్లు కల్పిస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. కొత్త డాక్టర్ కన్నా పాత రోగి మేలు అనే చందంగా కొత్త టీచర్ల కంటే అనుభవం ఉన్న పాత హెల్పర్లు మిన్న అని అన్నారు. కొత్తవారిని తీసుకున్న తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, పాత వారికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిని తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జోషి, వివిధ మండలాల అంగన్వాడీ హెల్పర్లు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్: ఈ విద్యా సంవత్సరంలో మెడికల్ కళాశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష కళాశాల నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాట్లపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫర్నిచర్ సిద్ధం చేయాలన్నారు. స్టాఫ్ రూమ్, సర్జరీ వాళ్లకు ఏర్పాటు చేయాలని, సిటిజన్ చార్ట్ బోర్డు పెట్టాలన్నారు. మెడికల్ హాస్పిటల్ బోర్డు పెట్టాలని ఆదేశించారు. ఓటి ల్యాబ్స్ ఆన్లైన్లో అప్డేట్ చేయాలని, 100 బెడ్స్, 100 మ్యాట్లు కావాలన్నారు. పీడియాట్రిక్ రూమ్స్ పెట్టాలని నంబరింగ్ చేయాలన్నారు. అన్ని విధాల హాస్పిటల్ ను సిద్ధం చేసి కాలేజీ పనులు రెండవ ఫ్లోర్ లో పది రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్చి గేట్ పెట్టాలని ఎక్విప్మెంట్‌పై ఆరాతీశారు. రిక్రూట్మెంట్‌పై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కళాశాల



ప్రిన్సిపాల్ రామకిషన్, సూపరింటెండెంట్ రంజిత్ కుమార్, అధికారులు పావని పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ ..

ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆర్బీఐ నిర్వహించే ఆర్థిక అక్షరాస్యతపై ప్రచురించిన పోస్టర్లను కలెక్టర్ సోమవారం విడుదల చేశారు. ఆర్థిక అక్షరాస్యత 2024 చేయండి సరైన ఆరంభం అవ్వండి ఫైనాన్షియల్ స్మార్ట్ అనే థీమ్తో ఎల్డిఎం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెల 27న 2కే రన్ స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



పోలీస్ జాగిలం రుద్ర ట్రైనర్‌లను..

అభినందించిన ఎస్పీ

నారాయణపేటటౌన్: ఐబిటీ మొయినాబాద్ సీటీసీ ట్రైనింగ్ సెంటర్లో 8 నెలలు శిక్షణ ముగించుకుని నారాయణపేట జిల్లా కేంద్రానికి వచ్చిన నూతన పోలీస్ జాగిలం రుద్ర ట్రైనర్స్ రవి, నరేందర్‌లు, ఆర్ ఐ శేఖర్ బాబుతో కలిసి ఎస్పీ కార్యాలయంలో సోమవారంఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ పొందిన జిల్లాలలో నారాయణపేట జిల్లాకు చెందిన పోలీస్ జాగిలం రుద్రకు రెండు గోల్డ్ మెడల్స్, ట్రైనర్స్ రవి, నరేందర్‌లకు బెస్ట్ ట్రైనర్ అవార్డులు జిల్లాకు మొదటి స్థానం రావడం తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త చేతుల మీదుగా అందుకోవడంతో ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఇకపై హత్యలు, దొంగతనాలు జరిగే వాటిపై మరింత లోతుగా పరిశోధన చేసి హంతకులను, దొంగలను పట్టుకోవాలని సూచించారు. ప్రతి రోజూ పోలీసు జాగిలాలకు క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలని, వాటితో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఎ.మహేష్, ఆర్ఐ శేఖర్ బాబు, పోలీసు జాగిలం రుద్ర, ట్రైనర్ కానిస్టేబుల్స్ రవి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేట మున్సిపల్ బడ్జెట్ కౌన్సిల్ సమావేశం వాయిదా

నారాయణపేట టౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ సునీత పుర కౌన్సిలర్లకు అందరికీ సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం ఉండగా బీ ఆర్ ఎస్ కౌన్సిలర్లు వివిధ పనులు ఉన్నాయని కమిషనర్ కు తెలిపినట్లు, బీజేపీ కౌన్సిలర్లు సమావేశపు హాల్లోకి ముగ్గురు కౌన్సిలర్లు వచ్చి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ ఒకరు మాత్రమే సమావేశపు గదిలో ఉన్నారు. కో ఆప్షన్ మెంబర్ తన స్థానంలో ఆసీనులై ఉన్నారు.. బీఆర్ఎస్ వైస్ చైర్మన్ కూడా సమావేశానికి గైర్హాజరయ్యారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు తమకు కేటాయించిన స్థానాలలో ఆసీనులై ఉన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. చైర్పర్సన్ గందే అనసూయ ను కౌన్సిల్ సమావేశం వాయిదా పడటానికి కారణాలను విలేకరులు ప్రశ్నించగా సొంత పనులు ఉన్నాయని కౌన్సిలర్లు వచ్చి వెళ్లిపోయారని తెలిపారు. ఈ విషయంపై కమిషనర్ సునీతను వివరణ కోరగా కోరం లేనందున మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కౌన్సిల్ సమావేశానికి రాకపోవడం వాయిదా వేయడం వెనుక బీఆర్ఎస్ పార్టీలో ముసలం స్టార్ట్ అయినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల కోసం ఉన్న కౌన్సిలర్లు బడ్జెట్ సమావేశానికి గైర్హాజర్ కావడం ఏమని విలేకరులు కమిషనర్ను కోరగా



సమాధానం లేదు. విలేకరులు అడిగిన ప్రశ్నకు చైర్ పర్సన్ సమాధానం దాటవేశారు. పుర వైస్ చైర్మను సమావేశానికి రాలేదు. ఈ విషయంపై వైస్ చైర్మన్‌ను నవ తెలంగాణ రిపోర్టర్ ఫోన్ చేసి వివరాలు అడుగుదామనుకుంటే ఫోన్ తీయలేదు.

అమ్మాయిలను వేధిస్తే..

చట్టపరమైన చర్యలు : ఏఎస్ఐ శ్రీ దేవి



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని రవితేజ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీ దేవి మాట్లాడుతూ స్కూల్లో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఎలాంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినులు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందిదని, సమయాన్ని వృథా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి సాధించి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం పోలీసులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్ : మండలంలో షబ్ ఎ బరాత్ ఘనంగా ముస్లింలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మజీద్ లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు షబ్ ఎ బరా త్ (జాగాని) ప్రాముఖ్యతను మతగురువులు వివరించారు. సంవత్సరం పాటు జరిగే శుభకార్యాలు మరణాలు తదితర వివరాలను అల్లా ఆదేశంతో దైవదూతలు వ్యక్తుల ఒక వివరాలను రాయడం జరుగుతుందని ముస్లింల నమ్మకం నాతో వేడుకుంటే పాపాలు మన్నిస్తారని నమ్మకంతో ష బ్ ఎ బరా త్ నిర్వహిస్తారు. మతగురువులు మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. దైవ ప్రవక్త మహమ్మద్ సల్లిల్లా అలైవసల్లం ప్రాముఖ్యతను వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా షబ్ ఎ బరాత్

కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఊట్కూర్ : షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు సోమవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లో మంజూరైన షాదీముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , నాయకులు , కార్యకర్తలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.అలాగే మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా షాదీ ముబారక్ కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.





నర్వ: నర్వ మండల కేంద్రము లోనీ రైతు వేదికలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకు వచ్చి అమలు చేస్తుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, ఎన్నారై పోలీస్ చంద్ర శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు శరణప్ప , తహసీల్దార్ మల్లా రెడ్డి, మండల రెవెన్యు ఇన్స్పెక్టర్ కృష్ణ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బాల్ రాజు మండల నాయకులు వివేకవర్ధన్ రెడ్డి,రవికుమార్ ఆయా గ్రామాల కళ్యాణలక్ష్మిషాదీముబారక్ లబ్ధి దారులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



క్రిష్ణా : మండలంలోని లిటల్ ఏంజెల్ స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్ విద్యార్థులను మూడు విభాగాలుగా విభజించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యా , కరస్పాండెంట్ కృష్ణ, తిమ్మప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఊట్కూర్ : మక్తల్ పట్టణంలోని రెహమానియా కాలనీలో ఎలిగండ్ల ఆర్టీసీ డ్రైవర్ రుక్మద్దీన్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న. మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



రైల్వే అండర్ పాస్ బ్రిడ్జీ ప్రారంభం



క్రిష్ణా : మండల కేంద్రంలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జీని సోమవారం వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. మండలంలోని కృష్ణ, తంగిడి అండర్ పాస్ బ్రిడ్జీని జాతికి అంకితం చేశారు. తంగడిగి గ్రామంలోని తంగిడి, కున్సీ అండర్ పాస్ బ్రిడ్జీకి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత వాహన దారులకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఈ బ్రిడ్జీలు సహాయపడతాయని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేను రైల్వే అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీరింగ్ శ్రీధర్ బాబు ఐటడబ్లు హేమంత్, టీసీ పవన్‌రెడ్డి, టీటీఐ ఎన్పీ గోపాల్, హేమంత్ తదితర రైల్వే అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



క్రిష్ణా : మండలంలోని ముడుమల్ గ్రామంలో సోమవారం సీసీరోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమిపూజ నిర్వహించి ప్రారంభించారు.రూ.5 లక్షలతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో నిధులను కేటాయించి సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ లక్ష్మీనారాయణ, గడుగు వెంకటేష్, వాకిటి భీమశంకర్, దండు వెంకటేష్, కద్రు పెద్ద తమ్మప్ప, దండు రాఘవేంద్ర, శివప్ప, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

డీపీఆర్ఓకు అదనపు బాధ్యతలు



నారాయణపేట టౌన్ : జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా డీపీఆర్ఓ ఎంఏ రషీద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేటలో పని చేసే అధికారి వరంగల్ కు బదిలీపై వెళ్లడంతో డీపీఆర్ఓ ఎంఏ రషీదుకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

అన్నదాతపై మోదీ ప్రభుత్వ ధమనకాండను ఖండించండి

• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్

నారాయణపేట టౌన్ : అన్నదాతపై నరేంద్ర మోడీ ప్రభుత్వ ధమనకాండను ఖండించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ప్రజలను కోరారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని అందుకు కనీస మద్దతు ధర చట్టం తేవాలని,వ్యవసాయాన్ని బడా కంపెనీలకు అప్పజెప్పొద్దని కోరుతు గత కొంతకాలంగా రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అని విమర్శించారు. రైతులు ఢిల్లీ లోకి ప్రవేశించకుండా నడిరోడ్డు పై ప్రభుత్వమే మేకులు దించడం ,రైతులపై బాష్ప వాయు గోళాలు రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించడం



శత్రు దేశంతో యుద్ధము తలపిస్తోందని అన్నారు . ఉద్యమిస్తున్న రైతులపై దమనకాండ చేయడంతో పాటు యువరైతు సభ కరన్ సింగ్ ను పోలీసులు కాల్చి చంపడం దారుణమన్నారు. రైతుల పట్ల మోడీ అనుసరిస్తున్న ఈ వైఖరిపై ప్రజలు నిరసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, మల్లేష్ ,సాయిలు, హన్మంతు,సాధు ,దొబ్బలి భీంశప్ప, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వబడులు : ఎంఈఓ

ఊట్కూర్ : పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ బడులు అని మండల విద్యాధికారి వెంకటయ్య , మండల నోడల్ అధికారి అనీల్‌గౌడ్ అన్నారు. మక్తల్ మండలంలోని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాధికారి శ్రీ.యం.వెంకటయ్య మండల నోడల్ అధికారి శ్రీ.అనిల్ గౌడ్ ఆకస్మికంగా ప్రార్థన సమయంలో హాజరై, విద్యార్థులకు తగిన సూచనలు రోజువారీగా బడికి హాజరు కావాలి, సంబంధిత విషయాలపై పట్టు సాధించాలని సూచించారు. పునఃశ్చరణ రివిజన్ జరగాలని, 30 రోజులలో విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులు చేయాలన్నారు. సీఎల్ తక్కువగా వాడుకోవాలని, అనవసరమైన స్థానిక సెలవులు ఇవ్వకూడదని, మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనం అందించాలని, పరిసరాలను గ్రామపంచాయతీ వారితో శుభ్రపరచుకోవాలన్నారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యంను పరిశీలించాలని,

విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన ఉండాలన్నారు. సిలబస్ సకాలంలో పూర్తిచేసి అందరు విద్యార్థులకు చదవడం, రాండమ్‌గా వచ్చేటట్లు ఉపాధ్యాయులు ఒక ప్రణాళిక బద్ధంగా బోధించాలని సూచి ంచారు. వంట ఏజెన్సీలు కూడా పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య వంత ంగా ఉండేటట్లు రోజువారీగా ఉపాధ్యాయులు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. బోధన సమయంలో ఉపాధ్యా యులు టీఎల్ఎం బోధన సామాగ్రిని తప్పకుండా వినియో గించాలని, ఉపాధ్యా యుల బోధన బోధన సాధన ' రీతిలో జరగాలని సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు విభీషణ్ , రవీందర్ రెడ్డి, వరలక్ష్మి, సతీష్ కుమార్, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

